# ఐఎన్‌సిఇ. కోపరేటివ్ సొసైటి సర్క్యులర్ నెం. 09/2024-25

## సభ్యుల పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలు కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వారికి ధన్యవాదాలు!

## సొసైటీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా రక్తదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి!!

గౌరవ సభ్యులారా! -INCE కోపరిటివ్ సొసైటి

మన సొసైటీ విద్యా ప్రోత్సాహకాల కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలు అందుకున్న పిల్లలకు పాలకవర్గం తరపున అభినందనలు తెలియజేస్తున్నాము.

సొసైటి గత 31 సంవత్సరాల నుండి నవంబరు 14 నుండి 20 వరకు జరుగు సహకార వారోత్సవాలు సందర్భంగా సభ్యుల పిల్లలను విద్యలో ప్రోత్సహించడం కొరకు విద్యా ప్రోత్సాహకాలు అందిస్తుంది. ఈ సంవత్సరం కూడా 71వ సహకార వారోత్సవాలలో భాగంగా విద్యా ప్రోత్సాహకాలను కళా మేఘా ఆడిటోరియం, మేఘాద్రిపేట కోలనీలో తేది 14 నవంబరు 2024న నిర్వహించింది. స్వాతంత్ర్య సమరయోధులు మన భారత దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా జరుపు “బాలల దినోత్సవం” రోజున కార్యక్రమం జరిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ RAdm M Murali Mohan Raju, NM, CSO(P&A), HQENC వారు విచ్చేసి 7వ,10వ తరగతి పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలు అందజేశారు. వారు పిల్లలతో ముచ్చటిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇండియన్ నేవి సివిల్ ఎంప్లాయిస్ కోపరేటివ్ సొసైటీ ద్వారా ఈ కార్యక్రమం చేయడం అభినందనీయమని, పాలకవర్గం ఇప్పటికే సభ్యులకు సేవా దృక్పథంతో అనేక సేవలు అందిస్తున్నారని అభినందిస్తూ ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా Cmde Anup Joe, MS, MO(V) గారు విచ్చేసి ఇంటర్, ఇంజనీరింగ్ మెడికల్ లో మార్కులు/ర్యాంకులు సాధించిన పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలు అందించారు. చదువులో మరింత రాణించాలని ప్రతి ఒక్కరికీ తమ అభినందనలు తెలిపారు.

రక్షణ శాఖ 2024 సంవత్సరంను నేవల్ సివిలియన్ ఇయర్ గా ప్రకటించిన విషయం తెలిసిందే. కమాండ్ లోని వివిధ యూనిట్లలో పనిచేస్తున్న రక్షణ రంగ సివిలియన్ ఉద్యోగులు, అలాగే సొసైటి సభ్యుల పిల్లల విద్యా ప్రోత్సాహక కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి, గౌరవ అతిథిలకు, కార్యక్రమానికి వచ్చిన సివిలియన్ అధికారులకు, కుటుంబ సభ్యులతో వచ్చి పాల్గొన్న సభ్యులకు, మరియు కళా మేఘా ఆడిటోరియంను సమకూర్చిన డాక్ యార్డ్ మేనేజ్మెంట్‌కు పాలకవర్గం తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

**రక్తదాన శిబిరం:** మన సొసైటీ గత అనేక సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రక్త దానం ప్రాణ దానంతో సమానం. అత్యవసర సమయాల్లో రక్తం దొరకక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. రక్త నిధి కేంద్రాలలో రక్త నిల్వలు తగ్గుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో ఈ సంవత్సరం కూడా సొసైటీ వ్యవస్థాపక దినోత్సవమును పురస్కరించుకుని **తేదీ16-12-2024న, సోమవారం** రక్త దాన కార్యక్రమం జరపాలని పాలకవర్గం నిర్ణయించింది. కావున సభ్యులు, తూర్పు నౌకాదళ ఉద్యోగులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని అభ్యర్ధిస్తున్నాము. రక్తదాన శిబిరంలో పాల్గొనే సభ్యులు తమ పేర్లను సొసైటీ కార్యాలయమునకు అందజేయాలని కోరుతున్నాము.

**అభినందనలతో.**

పాలకవర్గం తరపున

**యడ్ల అంజని రాజేష్,** కార్యదర్శి

**విశాఖపట్నం**

**తే:18-11-2024**

# INCE Co-operative Society Circular No. 09/2024-25

# THANKS TO ALL THOSE WHO MADE THE EDUCATIONAL SCHOLARSHIP PROGRAM FOR MEMBERS' CHILDREN A SUCCESS!

# CELEBRATE THE SOCIETY'S FOUNDATION DAY BY DONATING BLOOD!!

**- INCE Co-operative Society**

***Hon'ble Members!***

On behalf of the Board of Management, we congratulate the children who have received talent awards in our society's education promotion program.

The Society has been providing educational scholarships to encourage members' children in education during the Cooperation Week celebrations held from November 14 to 20 for the last 31 years. This year too, as part of the 71st Co-operation Week, educational scholarships were organized at Kala Megha Auditorium, Meghadripeta Colony on 14 November 2024. It was organised on the auspicious occasion of Children's Day which was celebrated every year on the occasion of the freedom fighter and the first prime minister of India Pandit Jawaharlal Nehru's birthday. Hon'ble RAdm M Murali Mohan Raju, NM, CSO(P&A), HQENC was the chief guest of the program and presented Merit Scholarships to the 7th and 10th class children. He has affectionately interacted with the children and extended special congratulations. He has appreciated this program which was organised by the Indian Navy Civil Employees Cooperative Society many services rendered to the members. He suggested to extend more services. Hon'ble Cmde Anup Joe, MS, MO(V) was the guest of honour and gave educational scholarships to the children who secured good marks/Ranks in the Intermediate and Engineering, Medical. He congratulated everyone to excel in their studies.

It is known that the Ministry of Defence has declared the year 2024 as Naval Civilian Year. We would like to express our thanks to the defence sector civilian employees working in various units of the command, as well as the chief guest, guest of honour who attended the educational promotion program for the children of the society, the civilian officials who came to the program, the members who came and participated with their family members, and the management of the Dockyard for furnishing the Kala Megha Auditorium.

**BLOOD DONATION CAMP:** Our society has been conducting blood donation programs since last many years. Donating blood is equivalent to donating life. Many people are suffering due to a lack of blood during emergencies. Blood reserves in blood bank centres are decreasing. In such circumstances, the Board of Management has taken decision to hold the blood donation program on **Monday, 16-12-2024.** Therefore, Members and Employees of Eastern Naval Command are requested to participate in the program in large numbers. Members participating in the blood donation camp are requested to submit their names to the society office.

Visakhapatnam
18-11-2024

**With Regards.**

**On behalf of the Board of management**
**Y A RAJESH, Secretary**

PRAJASAKTI PRINTERS & PUBLISHERS PVT LTD. @ 9490099133